
పోటీలో రెండవ బహుమతి
రూ.2,000 పొందిన కథ

# ముత్యాలు-రత్నాలు

డా. కేతు బుచ్చిరెడ్డి



తోలారు రత్నాలును. మన దేశంలో చాలామందికి అడుక్కునేదే వృత్తి. కడుపు చేత బట్టుకొని, నమ్ముకుని ఆ వృత్తినే చేపట్టిన రత్నాలు కడుపును ఆ వృత్తి మోసం చేసింది.

"అక్కా! ఆకలేస్తోంది" అంది రత్నాలు.

"సర్లే. దా! నా దగ్గరా ఇరవై పైసలే ఉండాది. టీ తాగుదాం దా. ఆ డైవరోడు దుడ్డు ఇయ్యలేదు. మల్లా ఇస్తలే అన్నాడు" అంటూ టీ అంగడి వైపు పిల్చుకు వెళ్ళింది ముత్యాలు.

కడుపులో పడుతున్న వేడివేడి టీ అమృతప్రాయంగా తోచింది రత్నాలుకు. అంత వేడిగా ఉన్న టీని రెండు గుక్కల్లో ముగించి, కృతజ్ఞతా భావంతో ముత్యాలు వైపు చూసింది రత్నాలు.

రెండు గ్లాసులు ఒక దానిలో ఒకటి పెట్టి పై గ్లాసులో పది పైసల బిళ్ళలు రెండు వేసి, టీ చేస్తున్నవాడి కందించింది ముత్యాలు.

బస్ స్టాండు చివర చెట్టు క్రింద కూచున్నారిద్దరూ.

"అక్కా! రెండ్రోజులప్పట్నుంచి బువ్వే లేదు. అడుక్కోగా వచ్చింది, ఆడు ఈడు ఇచ్చిందాంతో నిన్న పొద్దన రెండిడ్లీ తినినా. అప్పటి ముంచీ అది గూడా లేదు. టీ తాగే దానిక్కూడా దుడ్డు లేదు. ఒట్టి కడుపు తో మాడి సస్తన్నా... అక్కా! నీకు డైవరోల్లు, క్లీనరోల్లు అపుడప్పుడు అర్ధరూపాయ, రూపాయ ఇస్తాంటారే .. నాకేమక్కా ఇయ్యరు... ఆడు ఈడు సెంపగిల్లి, ఒళ్ళు నలిపి, ఐదు, పదిపైసా లిస్తారంతేనే..." రత్నాలు పూర్తి చెయ్యకుండానే, "ఓ అదా! నీకు తెల్దులేయే. సిన్నదానివి" నవ్వుతూనే పూర్తి చేసింది ముత్యాలు.

"సెప్పక్కా! మాట్టాడే సత్తవ కూడా లేదు. పట్టరానంతాకలిగా ఉండాది. నేను నీ మాద్రి సంపాయిచ్చుకొని కడుపు నింపుకుంటా" కళ్ళలో నీళ్ళు తిరగ్గా చెప్పింది.

"నువ్వు పనికి రావే. ఇంకా సిన్నపిల్లవు... ఇంకా రెండు మూడేండ్లు పోతేగానీ..."

"అయితే నేనాకలితో సచ్చిపోవాల్సిందేనా అందాకా, సెప్పక్కా..." ఎంతో దీనంగా, ఎంతో ఆశగా మళ్ళీ అడిగింది.

ముత్యాలు మెదడులో ఆలోచనలు ముసిరినయ్. పద్దెనిమిదేళ్ళ ముత్యాలుకు గతం మనసులో మెరిసింది.

"అయితే నా ఎంబడి దా!" అంటూ బస్‌స్టాండ్‌కు కొంచెం దూరంలో వున్న గుడిసెల దగ్గరికి తీసికెళ్ళింది.

గుడిసె లోపలికి పోయి తిరిగొచ్చిన ముత్యాలు, "మా యమ్మ నన్ను 'పనికొచ్చేట్టు' సేసింది. మల్లెప్పుడో రెండేండ్లకు పెద్ద మనిసినయినాను...



**పాలిష్**

అబ్రహాం లింకన్ చాలా నిరాడంబరంగా జీవించేవాడు

లింకన్ ఓ రోజు బూట్లకు తానే పాలిష్ చేసుకుంటూంటే ఓ మిత్రుడు చూశాడు

"అదేమిటి! షూష్ మీరే పాలిష్ చేసుకుంటారా?" ఆశ్చర్యంగా అడిగాడు.

లింకన్ నవ్వి "ఏం ? మీరు ఇంకెవరి బూట్లయినా పాలిష్ చేస్తారా?" అని ఎదురు ప్రశ్న వేశాడు.

—జి.ఎస్.శర్మ (అమలాపురం)

అయ్యా సచ్చిపోయినాక ముసిల్దయిన మాయమ్మ, గంపెడు సిన్న పిల్లోల్లకు కూడేయలేక నన్ను సంపాయిచ్చక రమ్మని... సేసింది. ఇపుడు ఆయమ్మ లేదు... పోకిరీగా తిరిగిన అన్న... సెల్లెల్లు, తమ్మల్లు అంతా సెట్టుకొకరు, పుట్టకొకరు... యాడుండారో తెల్దు..." ఇన్నేళ్ళుగా గుండెలో గూడు కట్టుకున్న కథను చెప్పింది.

కన్నీళ్ళతో కూడిన అక్క ముఖంలోకి రత్నాలు ఏడ్పు ముఖంతో చూసింది.

"దా, పోదాం." అంటూ బస్ స్టాండ్ పక్కనున్న వంకలోకి నడిచారిద్దరూ.

"ఇదిగో ఈ చెండు... నేను పెడ్తాను..." అంటూ చెట్టు చాటుకు తీసుకపోయింది ముత్యాలు.

"ఇంక దా.. గంటకో పాలి వంక నీల్లల్లో కూకో. అపుడు నువ్వు 'పనికొస్తా'వు. బయం లేదులే. నేను సెప్పినట్టు సేత్తా ఉండు. ఆ డైవరోడు వచ్చినాడేమో సూసొస్తా. దుడ్డిస్తిడేమో!" అన్నది ముత్యాలు మళ్ళీ.


రత్నాలు భయంగా చూసింది ముత్యాలు వైపు!

ముత్యాలు జాలిగా చూసింది రత్నాలు వైపు!!

ముత్యాలు బస్ స్టాండులోకి నడిచింది.

రత్నాలు తాగిన టీ నిప్పుపైన నీటి బొట్టులా కడుపు కుంపటిలో ఎప్పుడో హరించుకుపోయింది.

## కథల పోటీలో రెండవ బహుమతి పొందిన డాక్టర్ కేతు బుచ్చిరెడ్డి స్వపరిచయం



నా వయస్సు 42 ఏళ్లు. రచయితగా నా వయస్సు 28 వసంతాలు. ఇన్నేళ్ల నుండి వ్రాస్తున్నా, అనుకున్నంతగా ఎదగలేదేమో అనిపిస్తున్న నాకు "ఇదిగో వీరు ఎదిగారు" అంటూ మీ రిచ్చిన ఈ బహుమతి ప్రత్యక్ష సాక్ష్యం. అందుకు కృతజ్ఞుణ్ణి.

పుట్టిల్లు కడప జిల్లాలో. మెచ్చి నిల్లు అనంతపురం! విద్యాభ్యాసం: మొదటి భాగం, రామకృష్ణా హైస్కూలు, ప్రభుత్వ కళాశాల, కడప; ముఖ్యమైన భాగం, యం.బి.బి.యస్, మెడికల్ కాలేజి, గుంటూరు. తండ్రిగాని తండ్రి మేనమామ కీ.శే.సుబ్బారెడ్డి గారిల్లు – కొట్టుకు పోతున్న జీవితానికో పట్టుగొమ్మ, గట్టు, గమ్యం.

మిత్రులతో కలిసి 'కవిత' మాస పత్రిక సంపాదక వర్గంలో చాలా స్వల్ప పత్రిక నిర్వహణానుభవం.

వృత్తి రీత్యా డాక్టర్ని, ప్రవృత్తి రీత్యా రచయితని. ఈ లోకాన్ని చూసినపుడు రచయితగా ఏమీ చేయ వీలు లేనందుకు కొండంత బాధ కల్గినా, డాక్టరుగా ఏదో కొంత చేయగల్గు తున్నందుకు గోరంత ఊరట. శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ. ముగ్గురు కుమారులు. పరిమిత కుటుంబం!

నా రచనలు – కథలు, గేయాలు, వ్యాసాలు దాదాపు అన్ని పత్రికల్లో, కడప రేడియో కేంద్రం నుండి, ప్రచురింప బడ్డాయి, ప్రసారమయ్యాయి. ప్రస్తుతం, ప్రభుత్వ పోలీసు ఆస్పత్రి వైద్యాధికారిగా, అనంతపురంలో ఉంటున్నా.

భవదీయుడు
డాక్టర్ కేతు బుచ్చిరెడ్డి



వాస్తవాలు

ఓ బడానాయకుడి బహిరంగ సభ ఉపన్యాసం సేకరించడానికి రిపోర్టర్‌ని పంపిస్తూ ఎడిటర్—

"కేవలం ఊకదంపుడు విషయాలకి ప్రాధాన్యం ఇవ్వద్దు. వాస్తవాలు మాత్రమే తీసుకోండి" అని సలహా ఇచ్చాడు.

ఆ రిపోర్టరు ఇచ్చిన రిపోర్టు ఇలా వుంది. "బడానాయకుడు ప్రజల నుద్దేశించి సాగించిన మూడు గంటల గంభీరోపన్యాసంలో తెలిపిన వాస్తవమల్లా మనకి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది..."

—ఎ.జయరాములు (సికింద్రాబాద్)

కడుపు నిండా నీళ్ళు తాగింది.

ముత్యాలు చెప్పినట్లు వంక నీళ్ళలో కూచుంది.

* * *

సూర్యాస్తమయమైంది.

రత్నాలు నీరసంగా బస్‌స్టాండులోకి నడిచింది. అపుడే వచ్చిన బస్సులోంచి దిగిన కండక్టరు పక్కన నిల్చున్న రత్నాలు బుగ్గలు పిండి, భుజాల్ని గట్టిగా నొక్కి, ఐదు పైసలు చేతిలో పెట్టి "రైట్" అన్నాడు. టైం లేదన్నట్టు బస్ కదిలింది.

'ఆకలేస్తోంది.. ఈ ఆకలికి తట్టుకోలేను. ఆకలి... ఏదైనా తినాల...' అనుకుంటూ తిరిగి తిరిగి బఠానీలు అమ్ముతున్న కుర్రాడి చేతిలో ఆ ఐదు పైసల బిళ్ళ పెట్టి, బఠానీలు చేతిలో పోయించుకుంది. పెద్దవిగా, బొరుగు బొరుగ్గా ఉన్న బఠానీలన్నీ గబగబా తినేసింది. మిగిలిన గట్టి గట్టిగా ఉన్న బఠానీలు నమిలే శక్తిలేక దిగమింగి, బస్ స్టాండు బయట వున్న కుళాయి దగ్గర కెళ్ళింది. అందరూ కడవలు, బిందెలు, బక్కెట్లు నింపు కుంటున్నారు. రత్నాలు కదుపును కుళాయి నీళ్ళతో నింపింది.

చీకటి పడింది.

అక్కడ, ఇక్కడా తిరిగింది. బస్ స్టాండు అంతా వెదికింది. ముత్యాలు పొద్దుననగా పోయింది. ఇంత వరకూ జాడే లేదు.

దరిద్రుడికి ఆకలి, సంతానం ఎక్కువన్నట్లు రత్నాలు కడుపులో మళ్ళీ ఆకలి రగుల్కొంది. ఆశ మేల్కొంది. ఆకలి ఆశను సతాయించింది.

బస్ స్టాండు మధ్యలో, బారు లైటు వెలుగు క్రింద నల్లగా నిల్చున్నాడొక క్లీనరు. పదిగంటలకు వచ్చే నెల్లూరు బస్ కోసం కాచుకుని ఉన్నాడు.

రత్నాలుకు వాడు తెలుసు. వాడికి రత్నాలు తెలుసు.

"మామా" అంది వాడి దగ్గరికి పోయి.

రత్నాలును చూసి నల్లటి ముఖంలో వాడి కళ్ళు మెరిశాయి — అమావాస్య రాత్రి ఆకాశంలో చుక్కలల్లే.

బుగ్గ గిల్లి, భుజం అదిమి, ఐదు పైసలు బిళ్ళ రత్నాలు చేతిలో పెట్టబోయాడు.

రత్నాలు వాడి చేతిని పక్కకు తోసేస్తూ, "వద్దు" అంటూ వాడి కళ్ళల్లోకి మత్తుగా చూసింది.

"మామా" అంది మళ్ళీ.

"ఇదేందే. ఇయ్యాల నీ యవ్వారం కొత్త రకంగా ఉండాది. అంతకంటే నువ్వు 'పనికి'రావే... ఇంకా రెండేండ్లు పోనీ..." అన్నాడు వాడు నవ్వుతూనే.

అంతలో వాళ్ళిద్దరి దగ్గరికి ముత్యాలు వచ్చింది.

"అక్కా! పొద్దుటి నుంచి కనిపిచ్చనేలేదే, నీ కోసరం కాసుకొని కాసుకొని సచ్చినా..." అంటూ పలకరించింది రత్నాలు.

"ఆ దొంగ నాయాలు దుడ్డియ్యలేదు గిడ్డియ్యలేదు. బతిమాలితే కూడెట్టిచ్చినాడు. ఆడితోనే తిరిగి తిరిగి కాళ్ళు సచ్చుబడి పోయి వస్తున్నా" అన్నది ముత్యాలు.

"ముత్తేలూ, నీ వుండవే. బస్సొస్తానే మనం పోదాం. రత్తాలు నువు పోయే" అన్నాడు వాడు.

"సూడక్కా! నేను పనికి రానంటున్నాడు. నువ్వన్నా సెప్పు." అంది రత్నాలు దీనంగా.

"పనికొస్తాది" ముత్యాలు.

"ఆ! ఎప్పుడే.. ఎప్పట్నుంచే... నేను కాసుకొనుండానే" కోరికను కక్కాడు వాడు.

"నీకే తెలుస్తాది. సూడు" అంటూ ముత్యాలు అక్కడి నుండి వెళ్ళిపోయింది.

బస్సొచ్చేసింది. క్లీనరు బస్‌లోకి పోయి పనిచేసి, డ్రైవరు, కండక్టరుకు చెప్పి వచ్చాడు.

వంకలోకి నడిచారిద్దరు. తాటి చెట్ల వెనకాల చంద్రుడు తొంగి చూస్తున్నాడు.

బస్ స్టాండులో అటు ఇటు తిరిగింది ముత్యాలు. టీ అంగడి దగ్గరి కెళ్ళింది. బెంచీల మీద కూచుని టీ తాగుతున్న డ్రైవర్ల, కండక్టర్ల ప్రక్కన పోయి నిల్చుంది.

వాళ్ళలో ఒక డ్రైవరు టీ తాపించి, ముత్యాలును తీసుకొని బస్‌స్టాండు బయటికి నడిచాడు.


వంకలోంచి బస్‌స్టాండ్‌లోకి వచ్చారు రత్నాలు, క్లీనరు.

రత్నాలు క్లీనరిచ్చిన చేతిలోని రూపాయి బిళ్ళను మళ్ళీ మళ్ళీ చూసింది. కళ్ళు సంతోషంతో మెరిశాయి. వాడు బీడీ తాగుతూ, నడుస్తున్న కొరివి దెయ్యములా అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

రత్నాలు బస్ స్టాండు బయటే, గేటు పక్కన అన్నం అమ్మే అవ్వ గంప దగ్గరకు చేరింది. అప్పుడే అవ్వ కిరసనాయిలు బుడ్డీ మలిపి, సర్దుకుంటోంది.

"అవ్వా! బువ్వయి పోయినాదా?" ఆత్రంగా

**జడ్జిమెంటు**



అడిగింది రత్నాలు.

'ఆకర్న, అడుగు బడుగు తేరగా పెద్దాననుకున్నామేవే పిల్లా. దుడ్డిస్తేనే పెట్టేది'' అంది అవ్వ ఖరాఖండిగా.

"ఆ — ఇస్తాలేవ్వా. ఆకలిగా ఉండాది. ఏమే ముందో పెట్టు" అంటూ రూపాయి బిళ్ళ చూపింది రత్నాలు.

అవ్వ "ఆ!.." అని నోరు తెరిచింది. అయితే అవ్వ నోట్లో పళ్ళు లేవు బయటపడ్డానికి, గుండెలో అమృతం లేదు తీయగా పల్కటానికి.

"కూకోయే రత్తాలు! ఒక సంకటి ముద్ద మిగిలింది. ఎంకల పులుసు గూడా యేత్తాలేయే!" అంటూ ఆకులో పెట్టిచ్చింది.

అవ్వ చేతిలో రూపాయి బిళ్ళ పెట్టి, ఆకుతో ముద్ద అందుకుంది. ఆబగా గబగబా మింగేసింది.

చెయ్యి కడుక్కుని, చెంబుతో నీళ్ళు గుటగుటా తాగేసింది.

అవ్వ మిగిలిన చిల్లర అరవై పైసలు రత్నాలుకిచ్చింది.

అవ్వ గంప నెత్తినెత్తుకొని వెళ్ళిపోయింది.

బస్ స్టాండులోని వెయిటింగ్ హాలులోకి నడిచింది రత్నాలు. అరుగు కింద ఉమ్ముల్లో, దుమ్ములో, బీడీ సిగరెట్ తుంటల్లో కొంగు పరచుకొని పడుకుంది.

ఒళ్ళంతా నొప్పులు. చీర వెనుక భాగం కొంత మేర రక్తంతో తడిసింది.

వేటినీ లెక్క చేయలేదు రత్నాలు.

లైట్లయినా లేని, చీకటి వెయిటింగ్ హాల్లో కళ్ళు మూసుకొని పడుకుంది రత్నాలు.

బయట చంద్రుడు వెన్నెల కారుస్తున్నాడు — రాజకీయ నాయకుల దేశసేవా ప్రపూరితమైన ఉపన్యాసాల జొల్లులా (జల్లులు కాదు!).

వెన్నెల రత్నాలును తాకలేదు. ఎలక్షను వాగ్దానాల ఉపన్యాసాలు ఆ పిల్ల ఆకలి తీర్చలేవు.

బస్ స్టాండు బయట ఎత్తయిన బోర్డుపైన ఏదో ఎరువుల కంపెనీ అడ్వర్‌టెయిజ్‌మెంటు "అధిక రాలుబడికి వరాల ఎరువులు" వాడటం వలన వచ్చిన పంటను చూపిస్తూ, అమాయకంగా మురిసిపోతున్న రైతు ఉన్నాడా అడ్వర్‌టైజ్‌మెంటులో!

ప్రక్కనే 'ఎర్ర త్రికోణం' — "చిన్నకుటుంబం చింతలు లేని కుటుంబం" కుటుంబ నియంత్రణ అడ్వర్‌టైజ్‌మెంటులో పేద దంపతులు.

కళ్ళు మూసుకున్న రత్నాలు మనసులో అంతా అన్నమే! ఆకలి లేదు. రేపటి నుండి ఆకలి తననేం చేయలేదన్న ధైర్యం — విశ్వాసం. తనింక బ్రతగ్గలదు. ఆకలితో మాడి చావవలసిన పనిలేదు. రేపటిని గూర్చి భయంలేదు. ఏదో తృప్తి. ఏదో నమ్మకం. ప్రొద్దున తను తీసుకున్న నిర్ణయం, చేసుకున్న పని తనకిస్తోంది.

ఆ పిల్ల తీసుకున్న నిర్ణయం, చేసుకున్న పని 'పెద్ద' 'గొప్ప' వాళ్ళకు చురక!

ఈ దేశంలో ముత్యాలు — రత్నాలు లాంటి అభాగ్యులెందరో!?

అలాంటి "ముత్యాలు — రత్నాలే' మనదేశానికి సంపత్తి అయిపోయింది!

*

# ఆంధ్రభూమిలో కథలు ముందుగానే చదివే అవకాశం పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక ప్రారంభం నుంచి పాఠకుల అభిప్రాయాలకు ఇస్తున్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే.

పాఠకులకు కొత్తగా ఇప్పుడు ఒక ఆకర్షణీయమైన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. కథలు చదవడంలో ఆసక్తి వున్న పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి కార్యాలయానికి రోజూ ఎన్నో కథలు వస్తూ వుంటాయి. ఈ కథల నన్నింటినీ పరిశీలించి ఎన్నిక చేసే అవకాశాన్ని పాఠకులకే ఇవ్వాలని సంకల్పించాము. ఈ ఎన్నికలో స్త్రీ,పురుషులు ఎవరయినా పాల్గొనవచ్చు.**

కథలు చదవడానికి మీకు వుండాల్సిన యోగ్యతల్లా ఆసక్తి. అంతే! ఎడిటర్ పర్యవేక్షణ ఎలాగూ వుంటుంది గనక, కథలు సెలెక్ట్ చెయ్యడం కూడా తేలికే!

**హైదరాబాదులోని పాఠకులే కాదు, ఏ ప్రాంతం వారయినా ఈ ఎన్నికలో పాల్గొనవచ్చు. పొరుగూరు నుంచి వచ్చేవారికి దారి ఖర్చులు మేమే భరిస్తూ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాము.**

మీ అభిమాన పత్రిక ఆంధ్రభూమిలో కథలు ఎన్నిక చెయ్యాలనే సరదా మీకుంటే మేము పిలిచినప్పుడు రావలసి వుంటుంది.

మీ అంగీకారాన్ని తెలియచేస్తూ పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి వివరాలు, అడ్రసు రాసి వెంటనే పంపించండి.

కవరు మీద అడ్రసు ఎడిటర్, స్టోరీ డిపార్ట్‌మెంట్, ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక, 36, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాదు — 500 003 అని వ్రాయండి.